


# కెరటం న్యూస్

( సామాన్యుడి ఆయుధం )




Published from.. Hyderabad, Khammam, Warangal, Nalgonda

సంపుటి : 04 సంచిక : 250 | గురువారం 11- సెప్టెంబర్ 2025 | ఎడిటర్ : వనం నాగయ్య | పేజీలు : 4 ఫోన్ : 9441877695

## బీరు, బిర్యానీ అలవాటు చేసింది కేటీఆర్ - పొన్నం ప్రభాకర్



**న్యూస్ డెస్క్, 10 సెప్టెంబర్ (కెరటం న్యూస్):** బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై మంత్రి పొన్నం ప్రభాకర్ కీలక వ్యాఖ్యలు చేశారు. బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. హైడ్రాపై, ఇళ్ల కూల్చివేతపై కేటీఆర్ మాట్లాడుతుంటే నవ్వొస్తోందని ఎద్దేవా చేశారు. ఎన్నికలు రాగానే ప్రజలను బీరు, బిర్యానీలకు అలవాటు చేసింది కేటీఆర్ అని మండిపడ్డారు. మాగంటి గోపీనాథ్‌పై అంత ప్రేమ ఉంటే మంత్రి పదవి ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు.

## ఆ మూడు కేసుల్లో.. చట్టం తన పని తాను చేసుకుపోతుంది : కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి



కాళేశ్వరం, ఫోన్ ట్యాపింగ్, ఫార్ములా ఈ కార్ రేస్ కేసుల్లో చట్టం తన పని తాను చేసుకుపోతుందన్నారు మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి. ప్రతిపక్ష పార్టీల పై తాము కక్ష్య సాధింపు చర్యలకు పాల్పడబోమని చెప్పారు. ఏసీబీ ప్రభుత్వానికి ఇచ్చిన నివేదిక ప్రకారం చర్యలు ఉంటాయని తెలిపారు.కాళేశ్వరం కేసును సీబీఐకి అప్పగిస్తున్నట్టు ప్రకటించిన తెలంగాణ ప్రభుత్వం.. ఫోన్ ట్యాపింగ్ కేసును కూడా సీబీఐకి అప్పగించేందుకు చర్యలు చేపట్టినట్లు తెలిసింది.



# ఇందిరమ్మ రాజ్యమంటే ఇండ్లు కూలగొట్టడమేనా?

- బీఆర్ఎస్ కార్యకర్త ఇంటి కూల్చివేత, మహిళ ఆత్మహత్య - ప్రభుత్వం దౌర్జన్యం పెంచిందన్న ఆరోపణ
- హైడ్రా అవినీతిపై తీవ్ర వ్యాఖ్యలు - రేవంత్ కుట్రలలో భాగమని ఆరోపించిన కేటీఆర్
- షాదీ ముబారక్, మైనార్టీ గురుకులాల రద్దు - కాంగ్రెస్ పాలనపై సంక్షేమ విమర్శలు
- రేవంత్‌కి ఓటు అంటే మోదీకి ఓటే
- జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో గులాబీ జెండా ఎగరాలన్న కేటీఆర్ - కార్యకర్తలకు యుద్ధానికి సిద్ధంగా ఉండాలన్న పిలుపు

**న్యూస్ డెస్క్, 10 సెప్టెంబర్ (కెరటం న్యూస్):** కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ప్రజలకు ఒక్క మేలు చేయకుండా, వారి జీవితాల్లో భయాన్ని పెంచిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర విమర్శలు చేశారు. "ఇందిరమ్మ రాజ్యమంటే ఇండ్లు కూల్చడం మాత్రమేనా?" అని ప్రశ్నించారు.

బుధవారం తెలంగాణ భవన్‌లో జరిగిన జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోని రహ్మత్‌నగర్ డివిజన్ కార్యకర్తల సమావేశంలో కేటీఆర్ ప్రసంగిస్తూ, ప్రభుత్వం ప్రజలపై అత్యాచారం చేస్తోందని ఆరోపించారు.

### కాంగ్రెస్ పాలనపై తీవ్ర విమర్శలు

రాజకీయ ప్రయోజనాల కోసం బీఆర్ఎస్ కార్యకర్త సర్దార్ ఇంటిని కూల్చి అతనిని ఆత్మహత్య చేసుకునే పరిస్థితికి తీసుకెళ్లారని, కూకట్‌పల్లిలో బుచ్చమ్మ అనే మహిళ 'హైడ్రా' భయంతో ప్రాణాలు తీసుకున్న ఘటనను గుర్తు చేశారు. ప్రజలు పొరపాటున కాంగ్రెస్‌కు ఓటు వేసినా, తమ ఇండ్లను కూల్చే అధికారం ప్రభుత్వం చేతికి వస్తుందని హెచ్చరించారు.

### హైడ్రా, అవినీతి ఆరోపణలు

హైడ్రా పేరుతో బిల్డర్ల వద్ద నుంచి కొట్టిన అవినీతి సొమ్మును ఉపఎన్నికలో పంచేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని, ఇది రేవంత్ రెడ్డి చేసిన కుట్రలలో ఒకటేనని మండిపడ్డారు. "దుర్గం చెరువులో అక్రమంగా నిర్మించిన రేవంత్ సోదరుడు తిరుపతిరెడ్డి ఇంటిని కూల్చే ధైర్యం ఈ ప్రభుత్వానికి ఉందా?" అని ప్రశ్నించారు.

## గ్రూప్ - 1 పరీక్షలను కాంగ్రెస్ ప్రభుత్వం ఎలా నిర్వహించిందో హైకోర్టు తీర్పు స్పష్టం చేస్తోంది : కవిత



**న్యూస్ డెస్క్, 10 సెప్టెంబర్ (కెరటం న్యూస్):** ఈ సంవత్సరం మొదట్లో కాంగ్రెస్ ప్రభుత్వం గ్రూప్-1 పరీక్షలు నిర్వహించింది. ఈ పరీక్షలకు సంబంధించిన ఫలితాలతో పాటు మెరిట్ లిస్టును సైతం టీజీపీఎస్సీ విడుదల చేసింది. అయితే ఈ పరీక్షల మూల్యాంకనంలో అవకతవకలు జారిగాయని, ఒకే కేంద్రంలో పరీక్షలు రాసిన అనేక మందికి ఉద్యోగాలు వచ్చాయని ఆరోపిస్తూ.. కొంతమంది అభ్యర్థులు కోర్టును ఆశ్రయించారు. వారి పిటిషన్ పై సుదీర్ఘంగా విచారించిన హైకోర్టు.. జనరల్ మెరిట్ లిస్టున్ రద్దు చేసింది.

## శాంతి చర్చలకు సిద్ధమే .. ముందు ఆపరేషన్ కగార్‌ను నిలిపివేయాలి



**న్యూస్ డెస్క్, 10 సెప్టెంబర్ (కెరటం న్యూస్):** మేం శాంతి చర్చలకు వ్యతిరేకం కాదు. కానీ.. ముందుగా ప్రభుత్వాలు ఆపరేషన్ కగార్‌ను నిలిపివేయాలి.. సాయుధ బలగాల మోహరింపును ఆపాలి' అని మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ స్పష్టం చేసింది. ప్రజల ప్రయోజనాలకోసం ఎప్పుడైనా చర్చలకు సిద్ధంగా ఉంటామని చెప్పింది. ఈ మేరకు బుధవారం ప్రజలకు, విప్లవకారులకు కేంద్ర కమిటీ పేర ఓ లేఖ విడుదల చేసింది. సీపీఐ (మావోయిస్టు) పార్టీ స్థాపనకు 21 ఏళ్లు పూర్తి అవుతున్న సందర్భంగా ఈ నెల 21 నుంచి 27 వరకు దేశవ్యాప్తంగా వార్షికోత్సవాలను విప్లవ స్ఫూర్తితో నిర్వహించాలని ఆ పార్టీ కేంద్ర కమిటీ పిలుపునిచ్చింది.

## ప్రభుత్వ ఆస్తుల్ని పప్పు, బెల్లాలకు అమ్మేస్తున్నారు



**న్యూస్ డెస్క్, 10 సెప్టెంబర్ (కెరటం న్యూస్):** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం రైతులను, వారి సమస్యలను పట్టించుకోవడం లేదని మాజీ సీఎం, వైఎస్సార్సీపీ అధినేత వైఎస్ జగన్ ధ్వజమెత్తారు. ఏపీలో సంపద సృష్టిస్తానని చెప్పిన సీఎం చంద్రబాబు.. ఇప్పుడు ప్రభుత్వ ఆస్తుల్ని పప్పు, బెల్లాలకు అమ్మేస్తున్నారని, ఆయన ఏదైనా బావిలో దూకి చావాలని వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రంలో పరిస్థితులు చూస్తోంటే అసలు ప్రభుత్వం ఉందా అన్న అనుమానం కలుగుతోందన్నారు. సీఎం సొంత నియోజకవర్గమైన కుప్పంలోనూ రైతుల పరిస్థితి దారుణంగా ఉందన్నారు.రాష్ట్ర ప్రజలకు సంక్షేమం లేదు.. అభివృద్ధి లేదని, సూపర్ సిక్స్ ను అమలు చేశామని సీఎం అబద్ధాలు చెప్తూ మోసం చేస్తున్నారని దుయ్యబట్టారు.

## మేడారం జాతరపై రాజకీయం చేయొద్దు..



**న్యూస్ డెస్క్, 10 సెప్టెంబర్ (కెరటం న్యూస్):** మేడారం మహాజాతర నేపథ్యంలో జరుగుతున్న అభివృద్ధి పనులపై ఏబీఎన్ ఛానల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో మంత్రి సీతక్క కీలక వ్యాఖ్యలు చేశారు. గత ప్రభుత్వం, ముఖ్యంగా మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ మేడారం జాతర అభివృద్ధిని పూర్తిగా విస్మరించారని ఆమె ఆరోపించారు. కానీ ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జాతర నిర్వహణ, అభివృద్ధి పనులపై ముందుగానే ప్రణాళికలు రూపొందించి, వాటిని స్వయంగా పర్యవేక్షిస్తున్నారని సీతక్క తెలిపారు.మేడారం జాతరలో భక్తులు వేసే కానుకలను, బంగారం, డబ్బును ఉంచే గద్దెల వద్ద కొన్ని మార్పులు చేస్తున్నట్లు సీతక్క వెల్లడించారు.

## చరిత్రలో ఇదే తొలిసారి..

### వాళ్లను చూస్తుంటే గుండె తరుక్కుపోతున్నది



**న్యూస్ డెస్క్, 10 సెప్టెంబర్ (కెరటం న్యూస్):** రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లే రైతాంగానికి యూరియా సంక్షోభం వచ్చి పడిందని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు పేర్కొన్నారు. రైతు సమస్యలు పక్కనపెట్టి.. అసెంబ్లీలో బురద రాజకీయాలకు ప్రాధాన్యం ఇచ్చారు అని మండిపడ్డారు. భారత దేశ చరిత్రలో యూరియా కోసం రైతులు ఇంతగా తిప్పలు పడ్డ పరిస్థితులు ముందెన్నడూ లేదు. కాంగ్రెస్ చేతగాని, దద్దమ్మ పాలన వల్ల పంట పొలాల్లో ఉండాల్సిన రైతులు యూరియా కోసం నడిరోడ్ల వెంట బారులు తీరుతున్నరు. ఆధార్ కార్డు, పాస్ బుక్కులు చేత పట్టుకొని యూరియా బస్తా కోసం పడిగాపులు కాస్తున్నరు. పండుగ లేదు.. పబ్బం లేదు.. వాన లేదు.. ఎండ లేదు.. రాత్రి లేదు.. పగలు లేదు క్యూలో నిలబడుతున్నరు.

అలసి సొలసి పడిపోతున్నరు. ఓపిక లేక క్యూలో చెప్పులు, పాస్‌బుక్కులు, అట్ట డబ్బాలు, ఖాళీ సీసాలు, రాళ్లు పెట్టి రోజుల పాటు నిరీక్షిస్తున్నరు అని హరీశ్‌రావు తెలిపారు.

## భారత్ ఎప్పటికైనా మా దారికి రావాల్సిందే..

### ట్రంప్ సలహాదారు నవారో వ్యాఖ్యలు



**న్యూస్ డెస్క్, 10 సెప్టెంబర్ (కెరటం న్యూస్):** భారత్‌పై అమెరికా ప్రెసిడెంట్ డొనాల్డ్ ట్రంప్ వాణిజ్య సలహాదారు పీటర్ నవారో మరోసారి తీవ్ర వ్యాఖ్యలు చేశారు. తమ దేశంతో వాణిజ్య చర్చలపై ఏదో ఒకరోజు ఇండియా దారికి రావాల్సిందేనన్నారు. 'రియల్ అమెరికాస్ వాయిస్' షోలో నవారో ఈ కామెంట్స్ చేశారు. భారత్‌ను 'టారిఫ్ మహారాజా'గా అభివర్ణించారు.

# రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి వస్తే రాజకీయ సన్యాసం చేస్తా..

### కిషన్ రెడ్డి రాజీనామా చేస్తే నేను రాజీనామా చేస్తా -రాజాసింగ్



**న్యూస్ డెస్క్, 10 సెప్టెంబర్ (కెరటం న్యూస్):** నన్ను టార్గెట్ చేస్తూ బీజేపీ ఆఫీస్ లో ప్రెస్ మీట్ పెట్టారని ఎమ్మెల్యే రాజాసింగ్ అన్నారు.. తాను బీజేపీకి రాజీనామా జరగడానికి కారణం అందులో తప్పులు జరుగుతున్నాయని తెలిపారు.. బీజేపీ కార్యకర్తలను పక్కన పెడుతున్నారని రాజీనామా చేసినట్లు వెల్లడించారు. ఇంకా ఎన్ని రోజులు తనను టార్గెట్ చేస్తారని అడిగారు. తాను బీజేపీ కార్యకర్తల కోసం మాట్లాడానన్నారు. బీజేపీ రాష్ట్ర కమిటీలో 10 నుంచి 12 మందిని సికింద్రబాద్ పార్లమెంట్ నుంచి తీసుకున్నారని చెప్పారు.

ఇంతకీ ఇది రామ చందర్ రావు కమిటీ నా? మా కిషన్ రెడ్డి వేసిన కమిటీ నా? అని ప్రశ్నించారు. ఈ కమిటీతో బీజేపీ ప్రభుత్వాన్ని తెలంగాణలో తీసుకువస్తారా అన్నారు. ఒక వేళ తీసుకొస్తే నేను రాజకీయ సన్యాసం చేస్తా అని సంచలన వ్యాఖ్యలు చేశారు. బీజేపీ ఎమ్మెల్యేలు, ఎంపీలతో తనకు మంచి సంబంధాలు ఉన్నాయన్నారు.

## కేంద్ర మంత్రి రాజ్‌నాథ్‌తో సీఎం రేవంత్ భేటీ..

### తెలంగాణకు రక్షణ శాఖ భూములు.!



**న్యూస్ డెస్క్, 10 సెప్టెంబర్ (కెరటం న్యూస్):** ఢిల్లీ పర్యటనలో ఉన్న తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బుధవారం కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌తో భేటీ అయ్యారు. ఈ సమావేశంలో రాష్ట్రానికి సంబంధించిన పలు కీలక అంశాలపై చర్చించారు. ముఖ్యంగా, తెలంగాణలో ట్రాఫిక్ సమస్యలను పరిష్కరించేందుకు అవసరమైన రక్షణ శాఖ భూములను బదలాయించాలని సీఎం రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. హైదరాబాద్‌లోని ట్రాఫిక్ రద్దీని తగ్గించడానికి స్కైవేలు, ఎలివేటెడ్ కారిడార్ల నిర్మాణం అత్యవసరం అని ముఖ్యమంత్రి వివరించారు. ఈ ప్రాజెక్టుల నిర్మాణానికి రక్షణ శాఖ ఆధీనంలో ఉన్న భూములను రాష్ట్రానికి బదిలీ చేయాలని కోరారు. ముఖ్యంగా, మెహదీపట్నం రైతుబజార్ వద్ద స్కై వాక్ నిర్మాణానికి భూమి అవసరమని, దీనివల్ల ప్రజలకు మెరుగైన సౌకర్యాలు లభిస్తాయని చెప్పారు.

కెరటం న్యూస్



# ఆ మూడు కేసుల్లో.. చట్టం తన పని తాను చేసుకుపోతుంది: కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి

మొదటి పేజీ తరువాయి

ఈ మేరకు సిట్ దర్యాప్తును పరిశీలించడంతోపాటు సాధ్యాసాధ్యాలపై న్యాయనిపుణుల సలహాలు తీసుకుంటున్నట్లు సమాచారం.



గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో స్పెషల్ ఆపరేషన్ టార్గెట్స్ పేరుతో స్పెషల్ ఇంటెలిజెన్స్ బ్రాంచ్(ఎస్ఐబీ)లో ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేసిన సంగతి తెలిసిందే. అప్పటి ఎస్ఐబీ చీఫ్ ప్రభాకర్‌రావు నేతృత్వంలో మాజీ అడిషనల్ ఎస్పీ ప్రణీత్‌రావు టీమ్ అడ్డగోలుగా ఫోన్ ట్యాపింగ్ చేసింది. దేశభద్రతకు భంగం కలిగించే విధంగా ట్రాయ్‌కు తప్పుడు సమాచారం అందించారు. త్రిపుర గవర్నర్, హర్యానా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ సహా కేంద్ర మంత్రులు, ఐఏఎస్, ఐపీఎస్ అధికారుల ఫోన్ నంబర్లను ట్యాపింగ్ చేయించారు.

వీరితోపాటు కేంద్ర హెూంమంత్రి అమిత్ షా పర్సనల్ అసిస్టెంట్, ఆఫీస్ బేరర్లుసహా ప్రస్తుత కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ ఫోన్లను ట్యాప్ చేశారు. గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో వీరి మధ్య జరిగిన సంభాషణలు విన్నట్లు ఇప్పటికే సిట్ గుర్తించింది. ఈ మేరకు బండి సంజయ్సహా రాష్ట్ర బీజేపీ కార్యాలయ ఆఫీస్ బేరర్ల స్టేట్‌మెంట్లను సిట్ రికార్డ్ చేసింది.

ఫార్ములా–ఈ రేస్ స్కామ్‌లో రూ.600 కోట్ల క్విడ్‌ప్రో కో

ఫార్ములా–ఈ రేస్ స్కామ్‌లో రూ.600 కోట్ల క్విడ్‌ప్రో కో జరిగినట్లు ఏసీబీ ప్రాథమికంగా నిర్ధారించింది. ఫార్ములా–ఈ రేస్ నాలుగు సీజన్ల కోసం ఏమాత్రం సంబంధం లేని హెచ్ఎండీఏ ద్వారా మూడేండ్ల పాటు రూ.600 కోట్లు ఖర్చు చేసేలా అగ్రిమెంట్స్ చేసుకున్నారని, ఇందుకు పలు రూపాల్లో ప్రతిఫలం పొందేలా ప్రణాళిక రచించారని తెలిపింది. ప్రభుత్వం మారడంతో వీరి వ్యూహం బెడిసి కొట్టిందని.. ఇందుకు సూత్రధారులైన మాజీ మంత్రి కేటీఆర్, ఐఏఎస్ అర్విందె కుమార్ ముమ్మాటికీ శిక్షార్హులని పేర్కొంది.వీరిద్దరి న్యాయవిచారణకు అనుమతి కోరుతూ విజిలెన్స్ కమిషనర్, స్పీకర్, సీఎస్‌కు సెప్టెంబర్ 9న లేఖలు రాసింది.

# చరిత్రలో ఇదే తొలిసారి.. వాళ్లను చూస్తుంటే గుండె తరుక్కుపోతున్నది

మొదటి పేజీ తరువాయి

'పత్తి పూత దశతో ఉంది.. ఇప్పుడు యూరియా వేయకపోతే దిగుబడి రాదు' అని ఒక రైతు. 'వరి పొట్ట దశలో ఉంది.. యూరియా చల్లకపోతే పంట వేసి వ్యర్థం' అని మరొక రైతు పడుతున్న ఆవేదన చూస్తే గుండె తరుక్కుపోతున్నది. రాష్ట్రంలో నెలకొన్న యూరియా సంక్షోభానికి నిన్న సిద్దిపేట జిల్లా జగదేవ్‌పూర్‌లో కట్టలు తెంచుకున్న రైతుల ఆగ్రహమే నిదర్శనం. ప్రభుత్వ యంత్రాంగం మీద అసహనంతో జుట్లు పట్టుకొని కొట్టుకోవాల్సి రావడమే కాంగ్రెస్ వైఫల్యానికి నిదర్శనం. ఎక్కడికక్కడ హైవేలెక్కి ధర్నాలు చేస్తున్న రైతన్నల ఆగ్రహ జ్వాలలే నిదర్శనం. ఇది కాంగ్రెస్ తెచ్చిన సంక్షోభం.. రేవంత్ రెడ్డి నిర్లక్ష్యం వల్ల రైతన్నకు వచ్చిన సంక్షోభం అని హరీశ్‌రావు ధ్వజమెత్తారు. యూరియా అడిగిన పాపానికి రైతుల చెంపలు చెల్లుమనిపించిన సోకాల్డ్ ప్రజా పాలన ఇది. 22 నెలల పాలనలో యావత్ తెలంగాణ రైతాంగాన్ని నడి రోడ్డు మీదకు ఈడ్చిన దుర్మార్గ పాలన ఈ కాంగ్రెస్ ప్రభుత్వానిది, రేవంత్ రెడ్డిది. కేసీఆర్ పాలనలో సకాలంలో సరఫరా అయిన యూరియాను ఇప్పుడు ఎందుకు చేయలేకపోతున్నారు. పాలకులు మారగానే పాలసీలు మారిపోతాయా? రైతుల కష్టాలు తీర్చని ప్రభుత్వం ఏండి ఏం లాభం. కేంద్రం నుంచి యూరియా తెప్పించడంలో, సరఫరాలో ఈ ప్రభుత్వానికి ఎలాంటి ముందస్తు ప్రణాళిక లేకపోవడం శోచనీయం. రాష్ట్రంలో రెండు నెలలుగా ఇదే పరిస్థితి కొనసాగుతున్నా, కాంగ్రెస్ ప్రభుత్వం మొద్దునిద్ర నటిస్తుండం దారుణం. రైతులకు అవసరమైన యూరియాను సరఫరా చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం ఘోరం వైఫల్యం. రైతు డిక్లరేషన్ అని దగా చేసారు. రుణమాఫీ, రైతు భరోసా, పంట బోనస్ పేరుతో పచ్చి మోసం చేసారు.

దేశానికి అన్నం పెట్టే రైతన్నను కన్నీళ్లు పెట్టిస్తున్నరు. అరిగోస పెడుతున్నరు. జై కిసాన్ అని నాటి కాంగ్రెస్ అంటే, నై కిసాన్ అని నేటి నేటి రేవంతు అంటున్నడు అని హరీశ్‌రావు నిప్పులు చెరిగారు. బిజేపీ, కాంగ్రెస్ ఎంపీలు ఉండి ఏం లాభం.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఒకరిపై ఒకరు నెపం నెట్టుకోవడం తప్ప చేస్తున్నదేం లేదు. బిజేపీ, కాంగ్రెస్ నిర్లక్ష్యం వైఖరి రైతాంగానికి మరణశాసనంగా మారింది. ఇప్పటికే కేంద్ర ప్రభుత్వం పామాయిల్‌పై దిగుమతి సుంకాన్ని 10 శాతం తగ్గించడంతో ఆయిల్ ఫాం రైతులు ఆందోళన చెందుతున్నారు. తాజాగా అమెరికా నుంచి దిగుమతి అయ్యే పత్తిపై సుంకాన్ని ఎత్తివేయడంతో మూలిగే నక్కపై తాటిపండు పడ్డట్టై బాధ పడుతున్నారు. ఇక యూరియా విషయంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిర్లక్ష్యం వైఖరి వల్ల రైతులు కంటి నిండా నిద్ర పోని పరిస్థితి. ఇన్ని సమస్యలు రైతులను చుట్టుముడుతున్నా ఇక్కడి బిజేపీ, కాంగ్రెస్ ఎంపీలకు ఉలుకు లేదు, పలుకు లేదు. 8 మంది బిజేపీ ఎంపీలు, 8 మంది కాంగ్రెస్ ఎంపీలు ఉండి తెలంగాణకు చేస్తున్నది ఏమున్నది. ఏమీ లేదు. శుష్క ప్రియాలు శూన్య హస్తాలు. పామాయిల్‌పై దిగుమతి సుంకం తగ్గింపును ఉపసంహరించుకోవాలని, పత్తిపై ఎత్తివేసిన దిగుమతి సుంకాన్ని యదావిధిగా కొనసాగించాలని.. ఈ మేరకు ఎంపీలు కేంద్రం పై ఒత్తిడి చేయాలని డిమాండ్ చేస్తున్నాం. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పనికి మాలిన డైవర్షన్ పాలిటిక్స్ మానుకొని, రైతాంగానికి అవసరమైన యూరియా సరఫరా చేయడంపై దృష్టి పెట్టాలని బిఆర్ఎస్ పక్షాన డిమాండ్ చేస్తున్నాం. లేదంటే యూరియా కోసం రైతుల పక్షాన ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని హెచ్చరిస్తున్నాం అని హరీశ్‌రావు పేర్కొన్నారు. .

# మేడారం జాతరపై రాజకీయం చేయొద్దు..



**న్యూస్ డెస్క్, 10 సెప్టెంబర్ (కెరటం న్యూస్):** మేడారం మహాజాతర నేపథ్యంలో జరుగుతున్న అభివృద్ధి పనులపై ఏబీఎన్ ఛానల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో మంత్రి సీతక్క కీలక వ్యాఖ్యలు చేశారు. గత ప్రభుత్వం, ముఖ్యంగా మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ మేడారం జాతర అభివృద్ధిని పూర్తిగా విస్మరించారని ఆమె ఆరోపించారు. కానీ ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జాతర నిర్వహణ, అభివృద్ధి పనులపై ముందుగానే ప్రణాళికలు రూపొందించి, వాటిని స్వయంగా పర్యవేక్షిస్తున్నారని సీతక్క తెలిపారు.

మేడారం జాతరలో భక్తులు వేసే కానుకలను, బంగారం, డబ్బును ఉంచే గద్దెల వద్ద కొన్ని మార్పులు చేస్తున్నట్లు సీతక్క వెల్లడించారు. తాము, పూజారులు కలిసి చేసిన మార్పులు సీఎం రేవంత్ రెడ్డికి సంతృప్తి కలిగించలేదని, అందుకే ఆయనే స్వయంగా గద్దెల వద్దకు వచ్చి పరిస్థితిని సమీక్షించనున్నారని ఆమె వివరించారు. ఈ నెల 13న లేదా 14న సీఎం మేడారం పర్యటనకు వచ్చే అవకాశం ఉందని తెలిపారు. గద్దెల మార్పుపై కొందరు కావాలనే తప్పుడు ప్రచారం చేస్తున్నారని మంత్రి సీతక్క ఆగ్రహం వ్యక్తం చేశారు. పూజారులు, భక్తుల మనోభావాలు దెబ్బతినకుండానే ఈ మార్పులు చేస్తున్నామని ఆమె స్పష్టం చేశారు. "మేడారం జాతర ఒక పవిత్రమైన ఉత్సవం. దానిని రాజకీయాలకు వేదికగా మార్చవద్దు. ఇది కేవలం భక్తితో చూడాల్సిన విషయం" అని ఆమె హితవు పలికారు. మహాజాతర సమయంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, వారికి సౌకర్యాలు మెరుగుపరచడానికే ఈ మార్పులు చేస్తున్నట్లు మంత్రి సీతక్క పేర్కొన్నారు. గతంలో నిర్లక్ష్యానికి గురైన జాతరకు ఇప్పుడు సరైన ప్రాధాన్యత ఇస్తున్నామని, భక్తులు సంతోషంగా తమ మొక్కులు చెల్లించుకునేలా ఏర్పాట్లు చేస్తున్నామని ఆమె అన్నారు. తెలంగాణ ప్రభుత్వం మేడారం జాతరకు అధిక ప్రాధాన్యత ఇస్తోందని, భక్తుల భద్రత, సౌకర్యాలపై పూర్తి శ్రద్ధ పెట్టిందని సీతక్క చెప్పారు. జాతర నిర్వహణలో గతంలో జరిగిన తప్పులు పునరావృతం కాకుండా చూస్తున్నామని, ఇది రాష్ట్ర ప్రభుత్వం ఒక ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్‌గా భావిస్తోందని ఆమె తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి పర్యటన తర్వాత ఈ పనుల వేగం మరింత పుంజుకుంటుందని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు.

# ఇందిరమ్మ రాజ్యమంటే ఇండ్లు కూలగొట్టడమేనా?

## - కేటీఆర్ మండిపాటు

మొదటి పేజీ తరువాయి



సంక్షేమ పథకాలపై వ్యతిరేకత

కాంగ్రెస్ ప్రభుత్వం మైనార్టీల సంక్షేమ పథకాలపై ఆసక్తి చూపడం లేదని, షాదీ ముబారక్, మైనార్టీ గురుకులాలు రద్దయ్యాయని, విద్యార్థులకు ఇప్పటివరకు స్కాలర్‌షిప్ కూడా ఇవ్వలేదని ఆరోపించారు. ముస్లింలను ఓటు బ్యాంకుగానే వాడుకుంటూ వస్తున్న కాంగ్రెస్ ఇప్పుడు మైనార్టీ మంత్రిని కూడా నియమించలేదన్నారు.

**రేవంత్ రవాణికీ బీజేపీకి మధ్య అనుబంధం**

"రాహుల్ గాంధీ బీజేపీ, మోదీ, సీబీఐలను వ్యతిరేకిస్తే.. రేవంత్ రెడ్డి ఆ పార్టీ అభిప్రాయాలకు విరుద్ధంగా నడుస్తున్నారు. ఆయన నాయకత్వంలో పనిచేసే కాంగ్రెస్‌కు ఓటు వేయడం అంటే మోదీకి ఓటు వేసినట్లే" అని కేటీఆర్ స్పష్టం చేశారు.

**గోపినాథ్ సేవలు గుర్తుచేసిన కేటీఆర్**

దివంగత నేత మాగంటి గోపినాథ్‌ను స్మరించిన కేటీఆర్, "ఇది ఎవరూ కోరుకోని ఉపఎన్నిక. ప్రజల పట్ల ఆయనకు ఉన్న నిబద్ధతను జూబ్లీహిల్స్ ఓటర్లు గుర్తుంచుకోవాలి" అన్నారు. వారి కుటుంబానికి ప్రజలు అండగా నిలవాలని పిలుపునిచ్చారు.

**బీఆర్ఎస్ అభ్యర్థిపై నమ్మకం**

పీజేఆర్ కుమారుడు విష్ణువర్ధన్ రెడ్డి బీఆర్ఎస్ అభ్యర్థిగా సత్తా చూపిస్తారని, నియోజకవర్గంలోని అన్ని డివిజన్లలో బీఆర్ఎస్ పరిస్థితి మెరుగ్గానే ఉందని పలు సర్వేలు తెలిపినట్లు చెప్పారు. "జూబ్లీహిల్స్‌లో బీఆర్ఎస్ గెలిస్తే, హైదరాబాద్ గులాబీ అడ్డా అన్న సంకేతాన్ని దేశానికి ఇవ్వగలమని" కార్యకర్తలను ఉత్సాహపరిచారు.

**కార్యకర్తలకు దిశానిర్దేశం**

ఈ నెల 14వ తేదీలోపు ప్రతి ఇంటికి వెళ్లి గోపినాథ్ చేసిన సేవలను గుర్తు చేయాలని, ఓటరు జాబితాల్లో పేర్లు గల్లంతవుతుంటే వెంటనే నమోదు చేయాలని సూచించారు. "యుద్ధంలా పోరాడితేనే విజయం సాధ్యమవుతుంది," అని కార్యకర్తలకు స్పష్టమైన సందేశం ఇచ్చారు.

# గ్రూప్ - 1 పరీక్షలను కాంగ్రెస్ ప్రభుత్వం ఎలా నిర్వహించిందో హైకోర్టు తీర్పు స్పష్టం చేస్తోంది:

## కవిత

**న్యూస్ డెస్క్, 10 సెప్టెంబర్ (కెరటం న్యూస్):** ఈ సంవత్సరం మొదట్లో కాంగ్రెస్ ప్రభుత్వం గ్రూప్–1 పరీక్షలు నిర్వహించింది. ఈ పరీక్షలకు సంబంధించిన ఫలితాలతో పాటు మెరిట్ లిస్టును సైతం టీజీపీఎస్సీ విడుదల చేసింది. అయితే ఈ పరీక్షల మూల్యాంకనంలో అవకతవకలు జారిగాయని, ఒకే కేంద్రంలో పరీక్షలు రాసిన అనేక మందికి ఉద్యోగాలు వచ్చాయని ఆరోపిస్తూ.. కొంతమంది అభ్యర్థులు కోర్టును ఆశ్రయించారు. వారి పిటిషన్ పై సుదీర్ఘంగా విచారించిన హైకోర్టు.. జనరల్ మెరిట్ లిస్టున్ రద్దు చేసింది. అలాగే 8 నెలల్లోపు రీవాల్యూయేషన్ చేయాలని, అది సాధ్యం కాకపోతే పరీక్షలను తిరిగి నిర్వహించాలని టీజీపీఎస్సీకి హైకోర్టు ఆదేశాలు ఇచ్చింది. కాగా మంగళవారం కోర్టు ఇచ్చిన తీర్పుపై జాగృతి అధ్యక్షురాలు , కవిత స్పందిస్తూ.. ఎక్స్ వేదికగా ఆసక్తికరమైన ట్వీట్ చేశారు. "కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్ని లోపాలతో గ్రూప్ - 1 పరీక్షలు నిర్వహించిందో హైకోర్టు తీర్పు స్పష్టం చేస్తోంది. గ్రూప్ - 1 మెయిన్స్ ఫలితాలను తెలంగాణ హైకోర్టు రద్దు చేయడం రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి చెంపపెట్టు. కాంగ్రెస్ పార్టీ విద్యార్థుల జీవితాలతో ఎంతగా చెలగాటం ఆడుతుందో గ్రూప్ - 1 ఫలితాలను హైకోర్టు నిలుపుదల చేయడంతోనే రూఢీ అయ్యింది. గ్రూప్ - 1 ప్రిలిమ్స్ నుంచి మళ్లీ పరీక్షలు నిర్వహించి అర్హులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలి. బడుగు బలహీన వర్గాలకు అన్యాయం చేసే జీవో 29 ని రద్దు చేయాలని ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కవిత తన ట్వీట్ లో రాసుకొచ్చారు.

# బీరు, బిర్యానీ అలవాటు చేసిందే కేటీఆర్

## - పొన్నం ప్రభాకర్



**న్యూస్ డెస్క్, 10 సెప్టెంబర్ (కెరటం న్యూస్):** బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై మంత్రి పొన్నం ప్రభాకర్ కీలక వ్యాఖ్యలు చేశారు. బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. హైడ్రాపై, ఇళ్ల కూల్చివేతపై కేటీఆర్ మాట్లాడుతుంటే నవ్వొస్తోందని ఎద్దేవా చేశారు. ఎన్నికలు రాగానే ప్రజలను బీరు, బిర్యానీలకు అలవాటు చేసిందే కేటీఆర్ అని మండిపడ్డారు. మాగంటి గోపీనాథ్‌పై అంత ప్రేమ ఉంటే మంత్రి పదవి ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు. ఎన్నికలు వస్తేనే కేటీఆర్ వస్తారు.. జూబ్లీహిల్స్ ఎన్నికల్లోనూ ప్రజలు బీఆర్ఎస్‌కు బుద్ధి చెప్పడం ఖాయమని అన్నారు. అంతకుముందు సంచార జాతులకు గుడ్ న్యూస్ చెప్పారు. ఇళ్ల నిర్మాణాలు చేయడానికి ప్రణాళికలు రూపొందిస్తున్నామని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. సంచార జాతులపై సర్వే జరుగుతుందని, సర్వే ద్వారా వాస్తవ పరిస్థితులు తెలుస్తాయని ఆయన అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మంచి తరాన్ని నిర్మించడానికి విద్యకి అధిక ప్రాధాన్యత ఇస్తుందన్నారు. సంచార జాతులు ఉద్యోగాలు పొందాలని, మన జాతి బిడ్డలకు మంచి చదువులు, నైపుణ్యాలు అందించాలన్నారు.

# భారత్ ఎప్పటికైనా మా దారికి రావాల్సిందే.. ట్రంప్ సలహాదారు నవారో వ్యాఖ్యలు



**న్యూస్ డెస్క్, 10 సెప్టెంబర్ (కెరటం న్యూస్):** భారత్‌పై అమెరికా ప్రెసిడెంట్ డొనాల్డ్ ట్రంప్ వాణిజ్య సలహాదారు పీటర్ నవారో మరోసారి తీవ్ర వ్యాఖ్యలు చేశారు. తమ దేశంతో వాణిజ్య చర్చలపై ఏదో ఒకరోజు ఇండియా దారికి రావాల్సిందేనన్నారు. 'రియల్ అమెరికాస్ వాయిస్' షోలో నవారో ఈ కామెంట్స్ చేశారు. భారత్‌ను 'టారిఫ్ మహారాజా'గా అభివర్ణించారు. "

అమెరికాపై ప్రపంచంలోనే భారత్ అత్యధిక సుంకాలను విధిస్తున్నది. మనం దీనిని ఎదుర్కోవాల్సి వస్తున్నది" అని అన్నారు. ఉక్రెయిన్‌పై దాడి చేయడానికి ముందు రష్యానుంచి క్రూడ్ ఆయిల్‌ను భారత్ కొనలేదని పేర్కొన్నారు. దీంతో యుద్ధం కోసం అమెరికా పన్ను చెల్లింపుదారులు మరింత డబ్బు పంపాల్సి వస్తున్నదని అన్నారు.

బ్రిక్స్ దేశాలు 'రక్త పిశాచులు'..

జపాన్, యూరోపియన్ యూనియన్, జపాన్, సౌత్ కొరియా, ఫిలిప్పీన్స్, ఇండోనేషియా?లాంటి దేశాలు అమెరికాతో మంచి వాణిజ్య సంబంధాలను ఏర్పరుచుకున్నాయని నవారో తెలిపారు. వీటిలాగే ఏదో ఒకరోజు ఇండియా కూడా తమతో వాణిజ్య చర్చల్లో దిగివస్తుందని చెప్పారు. ఒకవేళ రష్యా, చైనాతో జతకడితే భారత్‌కు మంచి ముగింపు ఉండదని హెచ్చరించారు. బ్రిక్స్ కూటమిలోని సభ్య దేశాలను 'రక్త పిశాచులు' అని అన్నారు. వారి అన్యాయమైన వాణిజ్య పద్ధతులు అమెరికా ఖజానాకు హాని కలిగిస్తున్నాయని ఆరోపించారు. ఆ కూటమి ఎక్కువ కాలం నిలబడదన్నారు.

# ప్రభుత్వ ఆస్తుల్ని పప్పు, బెల్లాలకు అమ్మేస్తున్నారు

**న్యూస్ డెస్క్, 10 సెప్టెంబర్ (కెరటం న్యూస్):** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం రైతులను, వారి సమస్యలను పట్టించుకోవడం లేదని మాజీ సీఎం, వైఎస్సార్సీపీ అధినేత వైఎస్ జగన్ ధ్వజమెత్తారు. ఏపీలో సంపద సృష్టిస్తానని చెప్పిన సీఎం చంద్రబాబు.. ఇప్పుడు ప్రభుత్వ ఆస్తుల్ని పప్పు, బెల్లాలకు అమ్మేస్తున్నారని, ఆయన ఏదైనా బావిలో దూకి చావాలని వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రంలో పరిస్థితులు చూస్తోంటే అసలు ప్రభుత్వం ఉందా అన్న అనుమానం కలుగుతోందన్నారు. సీఎం సొంత నియోజకవర్గమైన కుప్పంలోనూ రైతుల పరిస్థితి దారుణంగా ఉందన్నారు.

రాష్ట్ర ప్రజలకు సంక్షేమం లేదు.. అభివృద్ధి లేదని, సూపర్ సిక్స్ ను అమలు చేశామని సీఎం అబద్ధాలు చెప్తూ మోసం చేస్తున్నారని దుయ్యబట్టారు. దోచుకో, పంచుకో, తినుకో అన్న చందంగానే ప్రభుత్వం తీరు ఉందని ధ్వజమెత్తారు. 2019 వరకూ చంద్రబాబు మూడుసార్లు సీఎంగా చేసినా ఒక్క మెడికల్ కాలేజీ కూడా కట్టలేదని విమర్శించారు. ప్రభుత్వ స్కూళ్లు, కాలేజీలు, ఆర్టీసీ కాంప్లెక్సులు లేకుంటే ప్రజల పరిస్థితి ఎలా ఉంటుందో ఆలోచించాలని జగన్ సూచించారు. వైసీపీ హయాంలో రైతులు ఎప్పుడూ యూరియా కోసం రోడ్డెక్కలేదన్నారు. సీఎం మారినా అధికారులు మారనపుడు నాడు రైతులకు లేని కష్టాలు నేడు ఎందుకొచ్చాయి? అని ప్రశ్నించారు. తాము రైతులకు మంచి చేయాలనుకున్నాం కాబట్టే యూరియా కొరత రాలేదన్నారు. రైతులకు సబ్సిడీ కింద ఇవ్వాల్సిన ఎరువులను టీడీపీ నేతలే పక్కదారి పట్టించి, ఎరువుల కొరత సృష్టించి బ్లాక్ లో అమ్ముకుంటున్నారని జగన్ ఆరోపించారు. ఇది రూ.250 కోట్ల స్కామ్ అని, బ్లాక్ మార్కెటింగ్ పై ప్రభుత్వం చర్యలు ఎందుకు తీసుకోవట్లేదని ప్రశ్నించారు.

# రాజ్‌నాథ్‌తో సీఎం రేవంత్ భేటీ.. తెలంగాణకు రక్షణ శాఖ భూములు.!



**న్యూస్ డెస్క్, 10 సెప్టెంబర్ (కెరటం న్యూస్):** ఢిల్లీ పర్యటనలో ఉన్న తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బుధవారం కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌తో భేటీ అయ్యారు. ఈ సమావేశంలో రాష్ట్రానికి సంబంధించిన పలు కీలక అంశాలపై చర్చించారు. ముఖ్యంగా, తెలంగాణలో ట్రాఫిక్ సమస్యలను పరిష్కరించేందుకు అవసరమైన రక్షణ శాఖ భూములను బదలాయించాలని సీఎం రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. హైదరాబాద్‌లోని ట్రాఫిక్ రద్దీని తగ్గించడానికి స్కైవేలు, ఎలివేటెడ్ కారిడార్ల నిర్మాణం అత్యవసరం అని ముఖ్యమంత్రి వివరించారు. ఈ ప్రాజెక్టుల నిర్మాణానికి రక్షణ శాఖ ఆధీనంలో ఉన్న భూములను రాష్ట్రానికి బదిలీ చేయాలని కోరారు. ముఖ్యంగా, మెహదీపట్నం రైతుబజార్ వద్ద స్కై వాక్ నిర్మాణానికి భూమి అవసరమని, దీనివల్ల ప్రజలకు మెరుగైన సౌకర్యాలు లభిస్తాయని చెప్పారు.

సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి ప్రస్తావించిన మరో ముఖ్యమైన అంశం రాజీవ్ రహదారి విస్తరణ. హైదరాబాద్–కరీంనగర్–రామగుండంలను కలిపే ఈ రహదారిలో, ప్యాకేజీ జంక్షన్ నుండి ఔటర్ రింగ్ రోడ్డు జంక్షన్ వరకు ఆరు లేన్ల ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణానికి 83 ఎకరాల రక్షణ శాఖ భూమి అవసరమని తెలిపారు. ఈ ప్రాజెక్టు పూర్తి అయితే ట్రాఫిక్ రద్దీ గణనీయంగా తగ్గుతుందని వివరించారు. వీటితో పాటు, తెలంగాణలో సైనిక్ స్కూల్ ఏర్పాటుపైనా ఈ సమావేశంలో చర్చ జరిగినట్లు సమాచారం. సీఎం వెంట పలువురు తెలంగాణ ఎంపీలు కూడా ఈ భేటీలో పాల్గొన్నారు. రాజ్ నాథ్ సింగ్‌తో జరిగిన ఈ సమావేశం రాష్ట్ర అభివృద్ధి ప్రాజెక్టులకు ఊతమిస్తుందని భావిస్తున్నారు.

# రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి వస్తే రాజకీయ సన్యాసం చేస్తా..

మొదటి పేజీ తరువాయి

పార్టీని సర్వనాశనం చేస్తున్నారని వారు ఫోన్ చేసి చెబుతున్నారు. ఎంపీలు ఈ కమిటీతో సంతృప్తిగా ఉన్నారని చెప్పారు. ఆ విషయాన్ని బయటకు చెప్పారన్నారు.

"రామ చందర్ రావు వెనుక కొందరు ఉండి పార్టీని నడిపించాలని అనుకుంటున్నారు. డబ్బులు ఇచ్చి సోషల్ మీడియాను నడిపిస్తున్నారు. బీజేపీ రాష్ట్ర కార్యదర్శి వేముల అశోక్ మాట్లాడే పద్ధతి సరిగా లేదు. బీబీ నగర్ ఎయిమ్స్ లో పోస్ట్ లు ఇప్పిస్తానని రూ. మూడు లక్షలు తీసుకున్నారని మీపై ఆరోపణలు ఉన్నాయి. భార్యతో కలిసి రామచందర్ రావు ఇంటికి వెళ్లి కిరోసిన్ పోసుకున్నారట. నేను నాలుగో సారి పోటీ చేయాలా వద్దా? అని ఆలోచిస్తా. నన్ను గెలిపించింది మా బీజేపీ కార్యకర్తలే.. మళ్ళీ కూడా గెలిపిస్తారు. మా పార్టీ బాగు పడాలనేది నేను అనుకుంటున్న. అధికారంలోకి రావాలనే నా కోరిక.. నేను ఎమ్మెల్యే గా రాజీనామా చేయను. కిషన్ రెడ్డి రాజీనామా చేస్తే నేను రాజీనామా చేస్తా." అని రాజాసింగ్ వ్యాఖ్యానించారు.

# శాంతి చర్చలకు సిద్ధమే కానీ.. ముందు ఆపరేషన్ కగార్‌ను నిలిపివేయాలి



**న్యూస్ డెస్క్, 10 సెప్టెంబర్ (కెరటం న్యూస్):** మేం శాంతి చర్చలకు వ్యతిరేకం కాదు. కానీ.. ముందుగా ప్రభుత్వాలు ఆపరేషన్ కగార్‌ను నిలిపివేయాలి.. సాయుధ బలగాల మోహరింపును ఆపాలి' అని మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ స్పష్టం చేసింది. ప్రజల ప్రయోజనాలకోసం ఎప్పుడైనా చర్చలకు సిద్ధంగా ఉంటామని చెప్పింది. ఈ మేరకు బుధవారం ప్రజలకు, విప్లవకారులకు కేంద్ర కమిటీ పేర ఓ లేఖ విడుదల చేసింది. సీపీఐ (మావోయిస్టు) పార్టీ స్థాపనకు 21 ఏళ్లు పూర్తి అవుతున్న సందర్భంగా ఈ నెల 21 నుంచి 27 వరకు దేశవ్యాప్తంగా వార్షికోత్సవాలను విప్లవ స్ఫూర్తితో నిర్వహించాలని ఆ పార్టీ కేంద్ర కమిటీ పిలుపునిచ్చింది. శత్రువు కొనసాగిస్తున్న ఆపరేషన్ 'కగార్'ను తిప్పికొట్టి, పార్టీ, పీఎల్‌జీఏ (ప్రజా విముక్తి గెరిల్లా ఆర్మీ), ప్రజాసంఘాలను కాపాడుకోవాలని పేర్కొంది.

మళ్లీ పురోగమిస్తాం..

1972లో చారూ మజుందార్ హత్య అనంతరం, ఎన్నో ఆపరేషన్లు ఎదురైనా ఉద్యమం తిరిగి బలపడిందని లేఖలో మావోయిస్టులు గుర్తుచేశారు. నేటి వెనకంజ పరిస్థితి తాత్కాలికమని, క్రమపద్ధతిలో గెరిల్లా యుద్ధాన్ని కొనసాగిస్తే విప్లవోద్యమం మళ్లీ పురోగమిస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు. గత ఏడాది పార్టీ ప్రధాన కార్యదర్శి నంబాల కేశవరావు అలియాస్ బసవరాజు సహా పలువురు అగ్రనేతలు ప్రాణాలు కోల్పోయారు. 366 మంది మావోయిస్టు కార్యకర్తలు, గెరిల్లా యోధులు, ప్రజాసంఘాల సభ్యులు అమరులయ్యారని కేంద్ర కమిటీ తెలిపింది. అంతర్జాతీయ విప్లవోద్యమంలో కూడా అనేక మంది నేతలు మరణించారని, వారందరికీ శ్రద్ధాంజలి ఘటిస్తున్నామని పేర్కొంది.

ప్రజల దృష్టిని మళ్లించడానికే 'పథకాలు'

'వికసిత భారత్' నినాదం ప్రజలను మోసం చేయడమే తప్ప, దేశాన్ని కార్పొరేట్ల ఆధిపత్యంలోకి నెట్టడానికి చేస్తున్న యత్నమని మావోయిస్టులు ఆరోపించారు. 'ఆత్మనిర్భర్ భారత్, 'వోకల్ ఫర్ లోకల్' వంటి నినాదాలు ప్రజల దృష్టి మళ్లించడానికి మాత్రమేనని విమర్శించారు.

# దళిత విజయోత్సవ సభ గ్రాండ్ సక్సెస్



**ఖమ్మం టౌన్, 10 సెప్టెంబర్ (కెరటం న్యూస్):** జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు బొడ్డు బొందయ్య ఆధ్వర్యంలో సభ నిర్వహించడం ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నాగరిగారి ప్రీతం, జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ హాజరైనారు. జిల్లా కాంగ్రెస్ కార్యాలయం నందు జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షులు బొడ్డు బొందయ్య గారి ఆధ్వర్యంలో దళిత విజయోత్సవ సభను నిర్వహించినారు, ఈ సభకు ముఖ్యఅతిథిగా ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నాగరిగారి ప్రీతం, జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ పాల్గొన్నారు ఈ సందర్భంగా ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నాగరిగారి ప్రీతం మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాయడానికి ప్రధాన కారణం జిల్లా అని ఖమ్మం జిల్లాలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు వాళ్ళ కష్టం ఈరోజు కాంగ్రెస్ పార్టీ అధికారాన్ని అనుభవిస్తున్నామని సందర్భంగా తెలియజేస్తున్నాను రానున్న లోకల్ బాడీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరఫున ఎస్సీ రిజల్ట్ చేయబడిన స్థానాల్లో మీరందరూ కష్టపడే గెలిచే విధంగా నేనెప్పుడూ మీ అందరికీ అండ దండలుగా ఉంటామని కాంగ్రెస్ పార్టీలోని ప్రతి ఒక్క ఎంపీటీసీ జడ్పిటిసి సర్పంచ్ వార్డ్ నెంబర్లు ను గెలిపించుకునే బాధ్యత దళితుల ముఖ్యంగా ఉందని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాం లో ఎస్సీ కార్పొరేషన్ ద్వారా ప్రతి దళిత బిడ్డకు అనేక అవకాశాలు కల్పిస్తానని గత ప్రభుత్వం ఎస్సీ కార్పొరేషన్ను నిర్వీర్యం చేస్తే ఈనాడు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక నన్ను పూర్తిగా ప్రక్షాళన చేసి ఎస్సీలకు అండగా ఉండడానికి మళ్లీ ఎస్సీ ఎస్టీ సత్యాన్ని పునః ప్రారంభించిన ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు గార్ల కృష వాళ్ళని ఈరోజు ఎస్సీ కార్పొరేషన్ ప్రాణం పోసుకుందని సందర్భంగా తెలియజేస్తున్నాను. ఖమ్మం జిల్లాలో నికార్సైన కార్యకర్తలను కాపాడుకునే బాధ్యత నేను తీసుకుంటానని ఈ సందర్భంగా తెలియజేసినారు.. జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు శ్రీ పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ గారు మాట్లాడుతూ... ఈరోజు జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో దళిత విజయోత్సవ సభ నిర్వహించడం చాలా ఆనందంగా ఉందని ఖమ్మం జిల్లాలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ కోసం నిరంతరం పరితపిస్తారని కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం కష్టపడతారని ఖచ్చితంగా కాంగ్రెస్ పార్టీ క్యాడర్ను కాపాడుకునే బాధ్యత నాపై ఉన్నదని ఈ జిల్లా సమస్యలను రాష్ట్ర నాయకత్వానికి జిల్లా మంత్రివర్గానికి జిల్లా నాయకత్వానికి తెలియపరచి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తను కాపాడుకునే బాధ్యత నేను కూడా తీసుకుంటానని అదేవిధంగా ఈ జిల్లాలో దళిత సామాజిక వర్గానికి పెద్ద ఎత్తున నాయకత్వాన్ని తయారు చేయడంలో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించిందని దళితులు కాంగ్రెస్ పార్టీకి ఎప్పుడు అండగా ఉంటారని వారిని నాయకులకు తయారుచేసి ఈ రాష్ట్రానికి ప్రజాప్రతిని అందించడంలో ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు ముందంజలో ఉంటుందని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.. నేను డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క గారితో 35 ఏళ్లుగా సుదీర్ఘ ప్రయాణం కొనసాగిస్తున్నాను అలాంటి నాయకుడు దగ్గర నేను పని చేయడం నాకు చాలా గర్వకారణంగా ఉందని గతంలో ఒకసారి బట్టి విక్రమార్క గారు మనం ఎమ్మెల్యే అయిన మంత్రి అయిన ముఖ్యమంత్రి అయిన ప్రజల ఆగస్టు వరకు ప్రజా అభివృద్ధి మేరకు రాజకీయాలు చేయాలి తప్పితే వ్యక్తుల కోసం వ్యక్తి అభివృద్ధి కోసం పనిచేయకూడదు ఈనాడు రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన తర్వాత చట్టసభల్లో ప్రతి ఒక్కరికి న్యాయం జరగాలని ప్రజలకు ఎలాంటి అవసరాలు ఉన్నాయని తెలుసుకొని చట్టసభల్లో చర్చించి న్యాయం జరిగే విధంగా విక్రమార్క గారి నాయకత్వం కొనసాగుతుందని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. సమావేశ అనంతరం మొట్ట మొదటిసారి జిల్లాకు విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర ఎస్ సి కార్పొరేషన్ చైర్మన్ నాగరిగారి ప్రీతం ను జిల్లా ఎస్ సి సెల్ అధ్యక్షులు బొడ్డు బొందయ్య కార్యవర్గ సభ్యులు, జిల్లా లోని ఎస్ సి సెల్ మండల అధ్యక్షులు, నాయకులు వారిని ఘనంగా సన్మానించినారు. అనంతరం రాయిబరేలిలో లోక్ సభ పక్షనేత రాహుల్ గాంధీ గారిపై బిజెపి గూండాల దాడిని ఖండిస్తూ పాత బస్టాండ్ ముందు మోదీ దిష్టిబొమ్మను దహనం చేసిన జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు శ్రీ పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ గారు, రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నాగరిగారి ప్రీతం గారు ఈ కార్యక్రమంలో పాల్గొని మోడీ నిరంకుశ పాలనను బిజెపి గుండాల ఆగడాలను రాహుల్ గాంధీ గారి పై జరిగిన దాడిని తీవ్రంగా ఖండించినారు. ఈ కార్యక్రమంలో వీరితో పాటు రాష్ట్ర ఎస్ సి సెల్ కన్వీనర్ దర్జిచెన్నారావు, రాష్ట్ర కిసాన్ కాంగ్రెస్ నాయకులు దాసరి దానియేలు,జిల్లా అనుబంధ సంఘ అధ్యక్షులు కొత్తా సీతారాములు దొబ్బల సౌజన్య, వేజెండ్ల సాయి కుమార్, సయ్యద్ గౌస్, సయ్యద్ ముజాహిద్ హుస్సేన్, మొక్కా శేఖర్ గౌడ్, జిల్లా ఆర్ టి ఏ మెంబర్ గజ్జెల్లి వెంకన్న, పి సి సి సభ్యులు వడ్డే నారాయణరావు, పుచ్చకాయల వీరభద్రం యడ్లపల్లి సంతోష్, జెర్రిపోతుల అంజనీ కుమార్, లింగాల రవికుమార్,బచ్చలకూరి నాగరాజు,కందుకూరి వెంకటనారాయణ, వేల్పుల మురళీ, పమ్మి అశోక్,చింతపల్లి రామయ్య, ఆరెంపుల రవి,లక్ష్మీనారాయణ , కాళంగి కనకరాజు, పేరం యశ్వంత్, బెజ్జం గంగాధర్, గజ్జి సూర్యనారాయణ జిల్లా లోని అన్ని మండలాల ఎస్ సి సెల్ అధ్యక్షులు, జిల్లా ఎస్ సి సెల్ కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.




## బ్రాహ్మణులపై దాడులు, దూషణలు చేసే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి

### శ్రీ గాయత్రి బ్రాహ్మణ సేవా సంఘం



**కుత్బుల్లాపూర్, 10 సెప్టెంబర్ (కెరటం న్యూస్):** బ్రాహ్మణులపై జరుగుతున్న దాడులు, దూషణలు, కులవివక్షాత్మక వ్యాఖ్యలపై చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని మేడ్చల్ ఏసీపీ శంకర్ రెడ్డి, సూరారం సీఐ సుధీర్ కృష్ణలకు శ్రీ గాయత్రి బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో బుధవారం ఫిర్యాదు సమర్పించారు. శ్రీ గాయత్రి బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షులు గోగులపాటి కృష్ణమోహన్ దరఖాస్తులో వివరించిన ప్రకారం దొమ్మరి పోచంపల్లి గ్రామం (దుండిగల్ పీఎస్ పరిధి)లో బ్రాహ్మణుడు ఆలయ గర్భగుడిలో పూజలు చేస్తున్న సమయంలో, ఒక వ్యక్తి అక్రమంగా గర్భగుడిలోకి ప్రవేశించి ఆయనపై దాడి చేశాడనీ, సూరారం కాలనీ సంతోష్‌నగర్ (సూరారం పీఎస్ పరిధి)లో సంఘం ప్రధాన కార్యదర్శి నిట్టల వెంకట వీరభద్ర సుబ్రహ్మణ్య స్వామి ఇంటిపై ఇంటిపక్కవారు పలుమార్లు దాడులు చేయడంతో పాటు. అసభ్య పదజాలంతో దూషణలు చేయడం, వ్యక్తిగతంగా అవమానించడం, శారీరక మానసిక వేధింపులకు పాల్పడడం చేస్తున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ విషయమై స్థానిక పోలీస్ స్టేషన్‌లో పలు ఫిర్యాదులు ఇచ్చినా, వారిలో ఎటువంటి మార్పు లేదని తెలిపారు. ఈ ఘటనలు శాంతి భద్రతలకు ముప్పు కలిగిస్తుండటంతో పాటు, బ్రాహ్మణ సమాజ ప్రస్తుతం దెబ్బతింటోందని పేర్కొన్నారు. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని, సంఘ సభ్యులకు రక్షణ కల్పించాలని, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని గోగులపాటి కృష్ణమోహన్ ఫిర్యాదులో కోరారు. ఈ సందర్భంగా ఏసిపి శంకర్ రెడ్డి ఫిర్యాదుపై స్పందిస్తూ కులపరమైన దూషణలు, వ్యక్తిగత దాడులను ఎట్టిపరిస్థితుల్లో ఉపేక్షించేదిలేదని, నిందితులపై చట్టపరమైన చర్యలు చేపడతామని హామీ ఇచ్చినట్టు పేర్కొన్నారు. ఫిర్యాదు అందజేసిన వారిలో శ్రీ గాయత్రి బ్రాహ్మణ సేవా సంఘం ప్రధాన సలహాదారులు సర్వేపల్లి రమేష్ కుమార్, సంఘ సభ్యులు గడ్డం రాంబాబు, సంఘం ప్రధాన కార్యదర్శి నిట్టల వెంకట వీరభద్ర సుబ్రహ్మణ్య స్వామి, కార్యదర్శులు రాచపూడి ప్రభాకర్, సింహాచలం శ్రీధరాచార్యులు, హరి రాఘవేంద్ర, అచ్యుతుని ఫణీంద్ర, గడ్డం గోవర్ధన్, వెంకటరమణ చారి, కులకర్ణి వెంకటరావు, లవ్లేష్ శర్మ, తదితరులు పాల్గొన్నారు.

# ఏటిగట్టున పోరాటం



**మూవీ న్యూస్, 10 సెప్టెంబర్ (కెరటం న్యూస్):** రెండేళ్లుగా 'సంబరాల ఏటిగట్టు' సినిమాపైనే దృష్టి పెట్టి కష్టపడుతున్నారు యువ కథానాయకుడు సాయిదుర్గా తేజ్. దాదాపు రూ.125 కోట్ల వ్యయంతో రూపొందుతున్న పాన్ ఇండియా చిత్రమిది. విజయవంతమైన 'హను - మాన్' తర్వాత ప్రైమ్ షో ఎంటర్‌టైన్‌మెంట్ పతాకంపై కె.నిరంజన్ రెడ్డి, చైతన్యరెడ్డి సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ఇందులో ఐశ్వర్య లక్ష్మి కథానాయిక. రోహిత్ కె.పి. దర్శకుడు. దసరాకి విడుదల చేయడమే లక్ష్యంగా చిత్రీకరణ చేసుకున్నా... ఇటీవల పరిశ్రమలో జరిగిన సమ్మె కారణంగా వాయిదా పడింది. తదుపరి విడుదల తేదీని త్వరలోనే ప్రకటించనున్నారు నిర్మాతలు. ఈ నెలలోనే ప్రముఖ యాక్షన్ కొరియోగ్రాఫర్ పీటర్ హెయిన్స్ నేతృత్వంలో ఓ భారీ పోరాట ఘట్టాన్ని తెరకెక్కించనున్నట్టు సినీ వర్గాలు మంగళవారం ఓ ప్రకటనలో తెలిపాయి. ఇందులో సాయి దుర్గా తేజ్‌ని ఢీ కొట్టే శక్తిమంతమైన ప్రతినాయకుడి పాత్రలో బాలీవుడ్‌కి చెందిన ఓ స్టార్ నటుడు కనిపించనున్నారు. జగపతిబాబు, శ్రీకాంత్, సాయికుమార్, అనన్య నాగళ్ల, రవికృష్ణ తదితరులు కనిపించనున్నారు.

# మౌళికి బంగారం లాంటి అవకాశం



**మూవీ న్యూస్, 10 సెప్టెంబర్ (కెరటం న్యూస్):** ఇన్ స్టాలో రీల్స్ చేసే స్థాయి నుంచి సినిమాలో హీరోగా చేసే దాకా వెళ్లాడు మౌళి. మనోడికి ట్యాలెంట్ తో పాటు లక్ కూడా బాగానే ఉంది. అందుకే మొదటి సినిమాతోనే సూపర్ హిట్ అందుకున్నాడు. ఒక బలమైన బేస్ ను క్రియేట్ చేసుకోగలిగాడు. యూత్ లో మనోడికి మంచి ఫాలోయింగ్ ఏర్పడింది. పైగా ట్రోల్స్ కూడా మనోడిపై పెద్దగా లేవు. ఎందుకంటే మనోడు హీరోగా కంటే పక్కింటి కుర్రాడిలా బిహేవ్ చేస్తుంటాడు. మెచ్యూరిటీతో మాట్లాడటం.. ట్యాలెంట్ తో ఆకట్టుకోవడం.. ఇదే మనోడిని యూత్ కు దగ్గర చేస్తోంది.మంచి హిట్ పడటంతో బోలెడన్ని ఛాన్సులు వస్తున్నాయంట. ఇది మనోడికి బంగారం లాంటి అవకాశం. ఈ టైమ్ లో అవకాశాలు వచ్చాయి కదా అని ఏది పడితే అది చేస్తే కెరీర్ డౌన్ ఫాల్ అవడం ఖాయం. జర్నీ ఇప్పుడే స్టార్ట్ అయింది. ఎక్కువ కాలం హీరోగా ఉండాలి అంటే బలమైన బేస్ క్రియేట్ అవ్వాలి. అంటే కనీసం మూడు, నాలుగు హిట్లు ఖాతాలో ఉండాలి. కంటెంట్ మీద మౌళికి మంచి గ్రిప్ ఉంది. కాబట్టి మంచి కథలు సెలెక్ట్ చేసుకుని ఇంకో రెండు హిట్లు కొట్టాలంటే చాలు.. ఇంకో పదేళ్ల దాకా వెనక్కి తిరిగి చూసుకోవాల్సిన అవసరం ఉండదు.

# తండ్రైన వరుణ్ తేజ్.. మగబిడ్డకు జన్మనిచ్చిన లావణ్య త్రిపాఠి





**మూవీ న్యూస్, 10 సెప్టెంబర్ (కెరటం న్యూస్):** మెగా కుటుంబంలో సందడి వాతావరణం నెలకొంది. ఇవాళ మధ్యాహ్నం వరుణ్ తేజ్, లావణ్య త్రిపాఠి ఇద్దరూ తల్లిదండ్రులయ్యారు. హైదరాబాద్ లోని రెయిన్ బో ఆస్పత్రిలో హీరోయిన్ లావణ్య త్రిపాఠి పండంటి మగ బిడ్డకు జన్మనిచ్చారు. ఈ విషయాన్ని సోషల్ మీడియా వేదికగా మెగా ఫ్యామిలీ ప్రకటించింది. దింతో మెగా అభిమానులు, మెగా ఫ్యామిలీ సన్నిహితులు, తదితరులు కంగ్రాట్స్ చెబుతున్నారు.

మెగా కుటుంబానికి మెగా వారసుడు వచ్చాడని... సోషల్ మీడియా వేదికగా రచ్చ చేస్తున్నారు ఫ్యాన్స్. ఈ విషయం తెలియగానే.. షూటింగ్ వదులుకొని ఆసుపత్రికి వెళ్లారు మెగాస్టార్ చిరంజీవి. ఈ సందర్భంగా వరుణ్ తేజ్ అలాగే లావణ్య త్రిపాటికి శుభాకాంక్షలు కూడా తెలిపారు. అనంతరం మెగా వారసున్ని.. ఎత్తుకొని మెగాస్టార్ చిరంజీవి లాలించారు.

దీనికి సంబంధించిన ఫోటో సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. అటు నాగబాబు కుటుంబం కూడా... లావణ్య త్రిపాటి, మెగా వారసుడితో ఫోటోలు దిగింది. ముఖ్యంగా లావణ్య త్రిపాటితో ఓ రొమాంటిక్ ఫోటోను కూడా పంచుకున్నాడు వరుణ్ తేజ్. అటు ఈ విషయం తెలియగానే మెగా కుటుంబ సభ్యులు సోషల్ మీడియా వేదికగా కంగ్రాట్స్ చెబుతున్నారు.